# The Tukhachevsky Conspiracy
# On the 70th Anniversary of the Treason Trials

# దేశ ద్రోహంపై విచారణల 70వ వార్షికోత్సవం సందర్భంగా తుఖాచవస్కీ కుట్రపై పరిశీలన

యూరీ యెమెలియనోవ్

అనువాదం: యార్లగడ్డ వెంకట రావు.

రెడ్ ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్స్ మాజీ ఉన్నతాధికారి మార్షల్ M. తుఖాచవస్కీని మరి ఏడుగురు సోవియట్ సైనిక ప్రముఖుల అరెస్టుని గురించి 1937, జూన్ 11న మాస్కో రేడియో ప్రకటించింది. అరెస్టు అయినవారిని USSR సుప్రీం కోర్టు యొక్క సైనిక విభాగం ముందు విచారణకు ఉంచారు. సైనికులుగా తమవిధి నిర్వహణను, తమ సైనిక విధేయతా ప్రమాణాన్ని ఉల్లంఘించారనీ, విదేశ ప్రయోజనాలకోసం సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా దేశద్రోహానికి పాల్పడ్డారనీ రేడియో ప్రకటన తెలిపింది... ముద్దాయిలు ... ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాన్ని నిర్వహించారనీ, సోవియట్ వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న విదేశీ సైనికవర్గాలతో సంబంధం కలిగి ఉన్నారనీ అని నిరూపణ... ఆ దేశానికి అనుకూలంగా ప్రతివాదులు సైనిక గూఢచర్యం నిర్వహించారు. దేశం దాడికి గురైనప్పుడు ఎర్రసేన ఓటమిని ఖాయం చెయ్యడం వారి కార్యకలాపాల ధ్యేయం. పెద్ద భూఖండాల యాజమాన్యాన్నీ, పెట్టుబడిదారీ విధానాన్నీ పునరుద్ధరించడం వారి అంతిమ లక్ష్యం. నిందితులందరూ నేరాన్ని అంగీకరించారు.

క్లుప్తంగా విచారణ జరిపిన తరువాత USSR సుప్రీం కోర్టు ప్రతివాదులందరికీ మరణశిక్ష విధించింది. తరువాత గణనీయమైన సంఖ్యలో సైనిక మరియూ పార్టీ అధికారులను అరెస్టు చేసి విచారణ జరిపారు.

70 సంవత్సరాల క్రితం జరిగిన ఈ ఘటనలను ఇప్పుడు సోవియట్ అనంతర రష్యాలో మరొక సోవియట్ వ్యతిరేక ప్రచారానికి సాకుగా వాడుతున్నారు. ఈ ఘటనల 70వ వార్షికోత్సవం సందర్భంగా సామూహిక సమావేశాలు, కవాతులు క్రిష్టియన్ శిలువ గుర్తులు చేబూని నిర్వహిస్తున్నారు. USSR చరిత్ర అంతా అమాయక ప్రజలపై తీవ్రమైన హింస జరిగిన కాలమని వారు చెయ్యని నేరాన్ని వారిపై ఆరోపిస్తూ టి.వి మరి ఇతర ప్రసార సాధనాలు ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని ప్రచారం చేస్తున్నాయి. తుఖాచవస్కీ మరియూ ఇతర సైనికాధికారులను అరెస్టు చెయ్యడం వలన ఎర్రసేనను తీవ్రంగా కుంటుపరిచి 1941లో తీవ్రమైన ఎదురు దెబ్బలకూ, పెద్దఎత్తున భూభాగాలనూ, మానవ శక్తినీ కోల్పోవడానికి దారితీసేలా చేసిందని కూడా వాదిస్తున్నారు.

50 సంవత్సరాల క్రితం మొట్ట మొదటి మారుగా తుఖాచవస్కీ మరి ఇతర సైనికాధికారుల విచారణను గురించిన ఈ విధమైన వివరణను బహిరంగంగా నికెటా కృశ్చేవ్ చేశాడు. ఎర్ర సేనను (రెడ్ ఆర్మీని) రెండవ ప్రపంచ యుద్ధం సందర్భంగా బలహీన పరచడానికి జర్మను గూఢచార విభాగం గెస్టపో (Gestapo) తుఖాచవస్కీ మరి ఇతర సైనికాధికారుల గౌరవాన్ని మసకబారుస్తూ సంక్షిప్త పత్రాలను సృష్టించిందని, ఈ నకిలీ పత్రాలను సోవియట్ ప్రభుత్వానికి పంపారని అప్పటి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి నొక్కి చెప్పాడు. స్టాలిన్ అనుమాన రోగపీడితుడనీ, ఆ కారణంగానే జర్మనులు పంపిన నకిలీ పత్రాలను యధాతథంగా తీసుకుని తుఖాచవస్కీ మరి ఇతరుల అరెస్టుకు ఆదేశాలిచ్చాడనీ కృశ్చేవ్ వాదించాడు. కృశ్చేవ్ అభిప్రాయం ప్రకారం స్టాలిన్ కు మతిస్థిమితం లేకపోవడం, అతనిలో అంతర్లీనంగా ఉన్న క్రూరత్వం తదుపరి అరెస్టులూ, విచారణలకూ కారణం.

కృశ్చేవ్ చెబుతున్న దానిలో కొంత వాస్తవం ఉన్నప్పటికీ (ఉదాహరణకు గెస్టపో సృష్టించిన నకిలీ పత్రాల ఉనికి) ప్రస్తుత వ్యాసకర్తతో సహా అనేక మంది రష్యన్ చరిత్రకారులు వ్రాసిన ఇటీవలి ప్రచురణలు అతని (కృశ్చేవ్) వివరణలను ఖండించాయి. A. మర్టిరోస్యన్ యొక్క 'మార్షల్ల కుట్ర'

(Moscow, Veche, 2003), S. మినకోవ్ యొక్క 'స్టాలిన్ మరియు జనరళ్ళ కుట్ర (Moscow, Yauza, 2005), R. బలన్దిన్ మరియు S. మిన్రోవ్ ల రచన 'లెనిన్ నుండి కృశ్చేవ్ వరకు కుట్ర మరియు అధికారం కోసం పోరాటం' ల నుండి కృశ్చేవ్ చెబుతున్న వివరణల సారాన్ని ఖండించే వివరణాత్మక మరియు తగినన్ని సాక్ష్యాలను పాఠకుడు కనుగొంటాడు.

కానీ వీటిని మరి ఇతర రష్యన్ పుస్తకాలను ప్రచురించక ముందే, తుఖాచవస్కీ కుట్ర స్టాలిన్ యొక్క తెలివిమాలిన చర్య లేదా అతని ఊహ కల్పనా కాక పూర్తిగా వాస్తవమనే నిజాన్ని పాశ్చాత్య దేశాలలో అనేక మంది రచయితలు అనుమానం లేకుండా నిరూపించిన వాస్తవాలను ప్రచురించారు/ వెల్లడించారు. మాజీ జర్మను ఇంటలిజెన్స్ చీఫ్ వాల్టర్ స్కెల్లెన్ బెర్గ్ తన జ్ఞాపకాలలోనూ, 193౮ లో పశ్చిమ దేశాలకు USSR నుండి పారిపోయిన మాజీ NKVD [(ప్యూపిల్స్ కమిస్సార్ ఫర్ ఇంటర్నల్ అఫైర్స్) అంతరంగిక భద్రతా శాఖా మంత్రి] అధికారి అలేగ్జండర్ ఒర్లోవ్ ఒక పుస్తకం లోనూ, అమెరికన్ చరిత్రకారుడు జియోఫెర్రీ బైలీ ' కుట్ర దారులు' (ద కాన్స్పిరేటర్స్) అనే పుస్తకం లోనూ సరైన వాస్తవాలను వివరించారు. హిట్లర్ యొక్క మాజీ దుబాసీ పాల్ స్మిమిడ్ట్ (అతని సాహిత్య నామం పాల్ కారెల్) 'హిట్లర్ తూర్పుకు వెళ్ళాడు 1941-1943'['హిట్లర్ మూవ్స్ ఈస్ట్ 1941-1943']అనే పుస్తకంలో తుఖాచవస్కీ కుట్ర ఎలా రూపొందింది, అభివృద్ధి చెందింది అనే దాని వివరాలను సంక్షిప్తంగా ఇచ్చాడు.

రష్యన్, జర్మన్, అమెరికన్ రచయితలు వివరించిన, విశ్లేషించిన ఈ వాస్తవాలను సమీక్షించిన తరువాత 1937 ఘటనల మూలాలకు సంబంధించి కృశ్చేవ్ మరియు ఆధునిక రష్యన్ రాజకీయ ప్రసార సాధనాలు వివరిస్తున్న వాటికి భిన్నంగా అసలు వాస్తవం ఉన్నదని నిర్ధారణకు ఎవరైనా వస్తారు. మొట్టమొదటగా ఈ ఘటనలకు 1920లలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో జరుగుతున్న (సైద్ధాంతిక) పోరాటంతో సంబంధం ఉంది. 1918 నుండి సోవియట్ రిపబ్లిక్కు యొక్క రివల్యూషనరీ మిలటరీ కౌన్సిల్ చైర్మన్ గానూ, మరియూ దాని ప్యూపిల్స్ కమిస్సార్ ఫర్ మిలిటరీ అఫైర్స్ గానూ L.D. ట్రాట్స్కీ ఉన్నదనే విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. ఎర్ర సేన లోని చాలామంది ముఖ్య అధికారులు అంతర్యుద్ధ కాలంలో ట్రాట్స్కీ నియమించినవారే. తమ ప్రముఖుని భావాలను పంచుకున్న వారు పరిపాలనలో సైనిక పద్ధతులను, ప్రపంచ విప్లవ క్రమంలో ఎర్ర సేన పాత్రను గురించి అతిగా అంచనా వేసుకున్నారు. 1925లో ట్రాట్స్కీకి ఉద్వాసన జరిగిన తరువాత కూడా వీరిలో చాలామంది ఎర్ర సేనలో ముఖ్య పదవులలో కొనసాగారు.

వారు బహిరంగంగా ఖండిస్తున్నప్పటికీ, వారిలో చాలా మంది దుస్సాహస విధానాలు మరియు ప్రత్యేకించి సోవియట్ విప్లవానికి శత్రువులతో వ్యవహరించేటప్పుడు సైద్ధాంతిక సూత్రాలను విస్మరించడం వంటి వారి ప్రవర్తనతో ట్రాట్స్కీ యొక్క విలక్షణ భావనలు, వైఖరులను పంచుకోవడం కొనసాగించారు. సైనిక వ్యూహ సమస్యల మరియూ ఎర్ర సేన నిర్వహణలో దుస్సాహస విధానం తుఖాచవస్కీ మరియు అతని సమర్ధకుల సమూహం యొక్క ప్రత్యేక లక్షణం. ఈ సమస్యలపై విభేదాలు ఈ సమూహానికీ ఇతర మెజారిటీ ఎర్రసేన కమాండర్లకూ మధ్య అణగిఉన్న,కానీ పెరుగుతున్న ఘర్షణకు దారితీసింది.

స్వయంగా ట్రాట్స్కీ లాగానే ఎర్రసేన లోని ట్రాట్స్కీయిస్టులు కార్మికవర్గ మరియు సోవియట్ ప్రభుత్వ ప్రయోజనాలకన్నా తమ వ్యక్తిగత ఆకాంక్షలకు ప్రాముఖ్యత ఇచ్చే ప్రవృత్తి గలవారు. వారిలో కొందరు బోనపార్టిస్టు కెరీర్ గురించి కలలుగన్నారు.

కొందరు సోవియట్ మరియు జర్మను అధికారులు తమ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పరచుకోవడంలో, (తన రాజకీయ జీవితంలోని ట్రాట్స్కీ యొక్క విలక్షణమైన ధోరణి) అధికారం కోసం వ్యక్తిగతంగా చేసే పోరాటంలో రాజకీయంగా మరియు సైద్ధాంతికంగా అన్యవర్గ శక్తులతో పొత్తులు పెట్టుకునే ధోరణి తనంతటతానే బయటపడింది. జర్మనీ సైనిక శిక్షణ సంస్థలు కలిగి ఉండడాన్ని ఆసమయంలో వెరసైల్లెస్ ఒడంబడిక నిషేధించింది. అప్పుడు సోవియట్ ప్రభుత్వంలో ప్రభావశీలి అయిన ట్రాట్స్కీయిస్టు కారల్ రాడెక్ యొక్క చొరవతో కుదిరిన సోవియట్-జర్మను రహస్య ఒప్పందం ప్రకారం జర్మను అధికారుల పెద్ద సమూహం రష్యాలో తమ సైనిక శిక్షణా కేంద్రాలను స్థాపించారు ఆవిధంగా వెరసైల్లెస్ ఒడంబడిక నిబంధనలను ఉల్లంఘించారు. పెట్టుబడిదారీ దేశాల సోవియట్ వ్యతిరేక ఐక్యసంఘటనను అడ్డుకోవడంలో పురోగమనంగా సోవియట్ రష్యా, జర్మనీల మధ్య సహకారాన్ని చూసిన కారణంగా ఆ సమయంలో రాడెక్ మాత్రమే కాదు ఇతర సోవియట్ నాయకులు

కూడా ఈ ఒప్పందాన్ని సమర్ధించారు. ఒప్పందం యొక్క ప్రతికూల పరిణామాలను పరిగణనలోకి తీసుకోలేదు.

సోవియట్-జర్మనీ ఒడంబడిక ఉనికిలో ఉండగా తుఖాచవస్కీ మరియు అనేక మంది సోవియట్ సైనిక కమాండర్లు జర్మను సహచరులతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకున్నారు. జర్మను అధికారులు తరచుగా సోవియట్ అధికారులను జర్మనీకి ఆహ్వానించారు. దురదృష్టవశాత్తూ అటువంటి సంబంధాలు పూర్తిగా ఉద్యోగసంబంధ సమస్యల రంగంలో అభిప్రాయాలను పంచుకోవడానికే పరిమితం కాలేదు. ఇరుదేశాలకు చెందిన కొందరు సైనికాధికారులు సైనిక పాలన యొక్క ప్రయోజనాలను, ఇరుదేశాల పౌర జీవితంలో సమిష్టిగా సైనిక జోక్యానికి గల అవకాశాలను గురించి చర్చించడానికి మొగ్గుచూపారు. రెండు దేశాలలో రాజకీయ మార్పులు జరిగిన సందర్భంలో ఇరుదేశాల సైన్యం పరస్పరం సహకరించుకోవడానికి ప్రణాళికలు రూపొందడం ప్రారంభమయ్యింది.

1933లో నాజీలు అధికారం స్వాధీనం చేసుకోవడంతో జర్మనీ మరియు USSRల మధ్య క్రియాశీల సైనిక సహకారానికి అంతరాయం ఏర్పడింది. ఆసమయంలో జర్మను సైన్యమంతా హిట్లర్ ను సమర్ధించినా, వారు తమ స్వంత ప్రయోజనాలను చూసుకోవడానికి ఆసక్తి చూపారు, నాజీ పాలన తడబాటుకు గురైతే అధికారాన్ని చేజిక్కించుకోవడానికి సిద్ధంగా ఉన్నది. (జర్మను సైనిక కుట్రదారులు 1938లో దాదాపు అధికారాన్ని చేజిక్కించుకున్నంత పని చేశారు. ఒక వేళ బ్రిటన్ మరియు ఫ్రాన్స్ లు ధృఢమైన వైఖరి తీసుకుని చెకోస్లొవేకియాను కాపాడితే యుద్ధంలో తాము ఓడిపోతామని అప్పుడు వారు భయపడ్డారు. మ్యూనిచ్ లో ఫ్రాన్స్ మరియు బ్రిటన్ లు లొంగిపోవడం కుట్రదారులు తమ ప్రణాళికను వదలుకునేటట్లు చేసింది. నాజీ పాలన అప్పటికే దాదాపు ముగిసిన 1944లో హిట్లర్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి వారు మరొక ప్రయత్నం చేశారు.)

తుఖాచవస్కీ మరియూ అతని అనుచరులూ USSR అధికారాన్ని చేజిక్కించుకునే తమ స్వంత ప్రణాళికను తుఖాచవస్కీ మరియూ అతని అనుచరులూ పోషించారు. అదేసమయంలో తుఖాచవస్కీ మరియూ ఇతరులు కొంతమంది తమ బోనపార్టిస్టు ప్రణాలికను విజయవంతం చెయ్యడానికి కొంతమంది ప్రతిష్టాత్మక నాయకుల మద్దతు పొందడానికి ప్రయత్నించారు. పాల్ కారెల్ ప్రకారం 1935 నుండే ఖబరోవస్క్ లో ఒక విధమైన రివల్యూషనరీ కమిటీని తుఖాచవస్కీ నిర్వహిస్తున్నాడు... దాని సభ్యులలో సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారులూ, సైనిక కమాండర్లు ఉన్నారు, ఉన్నత పదవులలో ఉన్న ఉత్తర కాకస్ లోని పార్టీ నాయకుడు బోరిస్ షెబోల్డఎవ్ వంటి కొంతమంది యువ కార్యకర్తలు కూడా ఉన్నారు.

సోవియట్-జర్మను సైనిక ఒడంబడికను రద్దు చేసినప్పటికీ తుఖాచవస్కీ జర్మను జనరళ్ళతో సన్నిహిత సహకారం కొనసాగించాడు. కారెల్ ఈ విధంగా వ్రాశాడు: ‘1936 వసంత ఋతువులో తుఖాచవస్కీ కింగ్ జార్జి V అంత్యక్రియలకు హాజరు కావడానికి సోవియట్ ప్రతినిధి బృంద నాయకునిగా లండన్ వెళ్ళాడు. అతని రాక పోకలు రెండూ జర్మనీగుండా జరిగాయి. ప్రముఖ జర్మను జనరళ్ళతో మంతనాలు జరపడానికి / మాట్లాడటానికి ఈ అవకాశాన్ని అతను ఉపయోగించుకున్నాడు. రష్యాలో జరిగే ఏ విప్లవాత్మక అశాంతినీ ఉపయోగించుకుని తూర్పు వైపు దాడికి జర్మనీ పూనుకోదని అతను నిర్ధారించుకోవాలనుకున్నాడు. అతనికి చాలా ముఖ్యమైనది ఏమిటంటే స్టాలిన్ ను కూలదోసిన తరువాత జర్మను-రష్యా కూటమి అనే అతని ఆలోచనకు సాకారం పలకడం... జర్మనీ-సోవియట్ యూనియన్ల మధ్య కూటమి అనేది తప్పించుకోలేని చారిత్రిక ఆజ్ఞ అని తుఖాచవస్కీకి బలమైన నమ్మకం కలిగింది.

ఆ సమయంలో తుఖాచవస్కీ రుమేనియా విదేశాంగశాఖా మంత్రిగా ఉన్న టిటులెస్కోతో చేసిన ధృవీకరించిన వ్యాఖ్యను తన పుస్తకం “కుట్రదారులు” (Conspirators)లో జియోఫెర్రీ బెయిలీ ఉదాహరించాడు. అతను (తుఖాచవస్కీ) ఈ విధంగా చెప్పాడు: “నీవు, నీ దేశ భవిష్యత్తును పాతదైన, అధ్యాయం ముగిసిన ఫ్రాన్సు, బ్రిటన్ వంటి దేశాల భవిష్యత్తుతో ముడిపెట్టడం తప్పు. మనం జర్మనీ వైపు మొగ్గుచూపాలి యూరపు ఖండంలో కొన్నిదేశాలు, కనీసం జర్మనీ నాయకత్వ స్థానాన్ని స్వీకరిస్తుంది”.

ఇంతలో తన బ్రిటన్ పర్యటన సందర్భంలో పశ్చిమ యూరపు దేశాలలో తుఖాచవస్కీ చేసిన జర్మను అనుకూల ప్రకటనలు ఫ్రాన్సు మరియూ చెకొస్లవేకియాలకు తెలిశాయి. ఈ రెండు దేశాలకూ USSRతో 1935లో కుదిరిన పరస్పర సహకార ఒడంబడిక వారిని నాజీ వ్యతిరేక ఒక ఉమ్మడి

కూటమిలో కలిపింది. తుఖాచవస్కీ వంటి ప్రముఖ వ్యక్తి జర్మను అనుకూల విధానం తీసుకున్నాడనే సమాచారం పేరిస్ మరియు ప్రాగ్ లను తీవ్రమైన ఆందోళనకు గురిచేసింది. తుఖాచవస్కీ ప్రకటనలను రెండు ప్రభుత్వాలూ సోవియట్ ప్రభుత్వ దృష్టికి తెచ్చాయి.

ఇంతలో 1936 చివరలో, 1937 ప్రారంభంలో అనేక మంది ఎర్ర సేన అధికారులను USSRలో అరెస్టు చేశారు. వారి విచారణలో సోవియట్ వ్యతిరేక విస్తృత కుట్రకు సంబందించిన సమాచారం NKVDకి అందింది. ట్రాట్స్కీయిస్టు ప్రతిపక్షంతో సంబంధమున్న కొందరు విచ్ఛిన్నకారుల అరెస్టు చెయ్యడం కొందరు పార్టీ నాయకులలో జాగరూకత మరియూ రాజకీయ దూరదృష్టి లోపించడాన్ని ఎత్తి చూపిన సమయం అది.

స్టాలిన్ దాని ప్రారంభకుడు అయినందున స్టాలినిస్టు రాజ్యాంగం అని పిలవబడుతున్న నూతన రాజ్యాంగాన్ని USSR ఆమోదించిన సమయంలో ఇదంతా జరిగింది. సోవియట్ సమాజాన్ని ప్రజాస్వామ్యీకరించడానికి ఉద్దేశించినది ఆ రాజ్యాంగం. దురదృష్టవశాత్తూ చాలా మంది పార్టీ నాయకులు, ప్రత్యేకించి స్థానిక స్థాయిలో నూతన రాజ్యాంగ సూత్రాలను ఆచరణలో పెట్టడానికి ఇష్టపడలేదు. 1917 నుండి దాదాపు రెండు దశాబ్దాలపాటు అంతర్యుద్ధ కాలంలో అనుసరించిన పరిపాలనా పద్ధతులకు అలవాటుపడి ఉన్నారు. వారిలో తమకు ఎదురులేని ఉన్నతపదవులలో ఉన్నారు, వారు వ్యక్తిగత స్నేహితుల సన్నిహిత వర్గాల నుండి మద్దతు పొందుతున్నారు. వాస్తవానికి వారి రాజకీయ వైఖరులు తుఖాచవస్కీ మరియూ అతని సమర్ధకుల రాజకీయ వైఖరులకు దగ్గరగా ఉన్నాయి. 1937 ఫిబ్రవరి-మార్చిలో జరిగిన కేంద్రకమిటీ ప్లీనరరీ సమావేశంలో అందులోని చాలా మంది సభ్యులు స్టాలినిస్టు రాజ్యాంగం అభ్యర్థించిన ప్రజాస్వామ్యీకరణకు బదులుగా అణచివేత చర్యలను పెంచాలని డిమాండు చేశారు.

ఈ ప్లీనరరీ సమావేశం లో స్టాలిన్ తన ప్రసంగంలో పార్టీ కార్యకర్తలందరి సైద్ధాంతిక మరియు రాజకీయ స్థాయిని పెంచవలసిన అత్యవసర అవసరాన్ని గురించి మాట్లాడాడు, వారి రాజకీయ శిక్షణకు ఒక ప్రణాళికను ముందుంచాడు. అదేసమయంలో తమ వ్యక్తిగత సమర్ధకుల సమూహాలను తమ చుట్టూ చేర్చుకునే పార్టీ నాయకుల ధోరణిని ఆయన తీవ్రంగా ఖండించాడు. పాత నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాజకీయ పాఠశాలలలో శిక్షణ పొందుతుండగా పార్టీ లోని ప్రతి స్థాయిలోనూ కొత్త నాయకుల/ కార్యకర్తల ఎన్నికను సూచించాడు. కమ్యూనిస్టు పార్టీ కార్మికవర్గంతో సన్నిహిత సంబంధం పెట్టుకోకపోతే అది నశించి పోతుందని స్టాలిన్ హెచ్చరించాడు. గ్రీకు పౌరాణిక గాధలో ఆంటటేయాస్ కు పట్టిన గతిని, తన తల్లి భూమితో సంబంధం కలిగి ఉండడంలో విఫలమైన వెంటనే హీర్క్యులస్ తో యుద్ధంలో ఓటమి పాలవడాన్ని ఆయన గుర్తుచేశాడు.

కానీ ఆయన మాటలను చాలా మంది పార్టీ నాయకులు పట్టించుకోలేదు. వారు తమ పదవులు పోతాయని భయపడ్డారు. తమపదవులకు తమతో పోటీకి వచ్చే అవకాశం ఉన్నవారిని వదిలించుకోవడానికి సామూహిక అణచివేతల ప్రణాళికలు రూపొందించడం వారు ప్రారంభించారు.

ఇంతలో తుఖాచవస్కీ మరి ఇతర కుట్రదారులు పార్టీ నాయకులలోని అశాంతిని ఉపయోగించుకుని సైనిక తిరుగుబాటు కోసం సన్నాహాలను వేగవంతం చేశారు. USSR రక్షణ మంత్రిత్వ శాఖా మంత్రి K.E.వొరోషిలోవ్ ను సైనిక సమస్యలపై చర్చలకు సమావేశం ఏర్పాటు చెయ్యమని తుఖాచవస్కీ అడగాలనుకున్నాడు. సమావేశానికి తన మద్దతుదారులతో వచ్చి, తనకు విశ్వాసపాత్రులైన సైనిక దళాలతో క్రెమ్లిన్ ను చుట్టుముట్టాలని తుఖాచవస్కీ ప్రణాళిక వేశాడు. స్టాలిన్ మరి కొందరు అతని పోలిట్ బ్యూరో సహచరులను అరెస్టు చేసి తక్షణమే కాల్చివెయ్యాలి అనేది ప్రణాళిక.

కేంద్ర కమిటీ ప్లీనరరీ సమావేశం ముగిసిన తరువాత కుట్రదారులు తమ సన్నాహాలను పెంచారు. కరెల్ ఈ విధంగా వ్రాశాడు: " మార్చి 1937లో స్టాలిన్ మరియు తుఖాచవస్కీల మధ్య పోరు నాటకీయంగా మారింది... అప్పుడు మార్షల్ ఎందుకు చర్యకు దిగలేదు? అతను ఇంకా ఎందుకు సంశయిస్తున్నాడు? సమాధానం చాలా సులభమైనది. తరచుగా ప్రధాన కార్యాలయాలు ఒకదానికొకటి వేలాది మైళ్ళ దూరంలో ఉండటంవలన, వారిపై రహస్య పోలీసుల నిఘా కఠినంగా ఉన్నందున వారు చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసి రావడం వలన, జనరల్ స్టాఫ్ ఆఫీసర్ల మరియూ కమాండర్ల కదలికలను సమన్వయము చెయ్యడం చాలా కష్టం. అనుమానం లేకుండా గణనీయమైన సంఖ్యలో

సైనిక దళాలను మాస్కోకు తరలించడం మే దినోత్సవాల పెరేడ్ సందర్భంగా సులభంగా సాధ్యమౌతున్నందున స్టాలిన్ వ్యతిరేక కుట్రను 1937, మే 1కి నిశ్చయించారు.

ఆ సమయంలో ట్రాట్స్కీ తన (ప్రతిపక్ష పత్రిక ) 'బులెటిన్ ఆఫ్ అపోజిషన్' లో స్టాలిన్ కు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటు జరిగే అవకాశాన్ని గురించి వ్రాశాడు. సోవియట్ సైన్యం సోవియట్ నాయకత్వానికి వ్యతిరేకంగా ఉన్నదనే పుకారు బెర్లిన్లో ఉన్నదని, స్టాలిన్ మరియూ వోరోషిలోవ్లకు 1937, ఏప్రియల్ 9న (రెడ్ ఆర్మీ ఇంటలిజెన్స్ బోర్డ్ ) ఎర్ర సేన గూఢచార విభాగ ప్రధాన అధికారి S. యురిట్స్కీ తెలియజేశాడు.

ఆ సమయానికి తుఖాచవస్కీ జర్మను సైనికాధికారులతో జరుపుతున్న మంతనాలగురించి గెస్టపోకు సమాచారం అందింది. రెండు దేశాల సైనిక నాయకత్వాల మధ్య గల సంబంధాల పూర్తి సమాచారం కోసం గెస్టపో ఏజంట్లు ఆర్కైవ్లలోకి (పురాతన పత్ర బాండాగారాల లోకి) చొచ్చుకుపోయి, జర్మను మిలటరీ సోవియట్లతో కలిగిఉన్న సంబంధాలకు సంబంధించిన కొన్ని పత్రాలను దొంగిలించారు. అర్కైవ్లకు నిప్పుపెట్టి తమ దొంగతనాన్ని దాచిపెట్టడానికి గెస్టపో ఏజంట్లు ప్రయత్నించారు. దొంగిలించిన పత్రాలను విశ్లేషించిన తరువాత వెహర్మచెట్ నాయకులకూ సోవియట్ సైనిక నాయకత్వానికీ మధ్య రహస్య సహకారం ఉన్నదనే దానికి సరిపడా సాక్ష్యం ఉన్నదనే నిర్ధారణకు గెస్టపో ఉప ప్రధానాధికారి హెయరిచ్ వచ్చాడు. గెస్టపో ఈ పత్రాలను గురించి హిట్లర్ కు తెలియజేసింది.

తుఖాచవస్కీ జర్మను అనుకూల ప్రకటనలు చేస్తున్నప్పటికీ హిట్లర్ మరి ఇతర నాజీ నాయకులు జర్మనీ మరియు USSR సైనిక నాయకత్వాల మధ్య ఉన్న రహస్య సంబంధాలపై సంతోషంగా లేరు. రష్యాలో సైనిక నియంతృత్వం ఏర్పడడం జర్మనీలో కూడా ఇలాంటి పరిణామాలను ప్రేరేపించవచ్చునని మరియు రష్యా సైనిక నియంత తుఖాచవస్కీ భవిష్యత్ తిరుగుబాటులో తన జర్మను సహచరులకు సహాయపడవచ్చునని నాజీ నాయకులు పరిగణించారు. ఇరుదేశాల సైనిక నాయకుల ఉమ్మడి కుట్రను అడ్డుకోవాలని హిట్లర్ నిర్ణయించుకున్నాడు. దొంగిలించిన పత్రాలను మాస్కోకు పంపమనీ, కానీ మరింత దిగ్భ్రాంతికి గురిచేసే కల్పనలను వాటికి జోడించమనీ అతను ఆదేశించాడు. తప్పుడు చేర్పులు ఉన్నాయనీ కానీ సోవియట్ యూనియన్ కు రహస్యంగా అమ్మిన మొత్తం పత్రాలలో అవి చాలా స్వల్పమనీ జర్మను గూఢచార విభాగ ప్రధాన అధికారి 'వాల్టర్ స్చెల్లెన్బర్గ్' ఆ తరువాత వ్రాశాడు. (తమకు జర్మను పత్రాలు అందకముందే స్టాలిన్ మరియూ ఇతర పోలిట్ బ్యూరో సభ్యులకు తుఖాచావస్కీ కుట్ర గురించి తెలుసునని, అ తరువాత 1971లో V.M. మాలటోవ్ పేర్కొన్నాడు.)

ఆ తరువాతి ఘటనలను గురించి విభిన్న వివరణలు ఉన్నాయి. మే, 1వ తేదీన జరగవలసిన సైనిక తిరుగుబాటు చివరి నిమిషంలో నిష్ఫలమైనదనే దానికి ఒక వైపున తగిన సాక్ష్యాలు ఉన్నాయి.కవాతు ప్రారంభమైన వెనువెంటనే లెనిన్ మసోలియం పైన ఉన్న వేదికపై ఉన్న స్టాలిన్ మరియూ ఇతర పోలిట్ బ్యూరో సభ్యులపై తీవ్రవాదుల దాడి జరుగబోతున్నదనే పుకారులు విస్తరించడాన్ని ఆ సమయంలో రెడ్ స్క్వేర్ లో ఉన్న కొందరు గుర్తుకు తెచ్చుకున్నారు. రెడ్ స్క్వేర్ ప్రక్కనే ఉన్న భవనం యొక్క పై అంతస్తులో అతను కాల్పులు జరపడానికి సిద్ధమౌతున్న సమయంలో తాను వ్యక్తిగతంగా ఒక తీవ్రవాదిని అరెస్టు చేశానని ఆ తరువాత NKVD అధికారి పావెల్ మెషిక్ చెప్పాడు. ఈ అరెస్టు చేసినందుకు అతనికి ఆర్డర్ ఆఫ్ లెనిన్ లభించిందని మెషిక్ చెప్పాడు.

పోలిట్ బ్యూరో సభ్యుల ప్రవర్తనలో భయాందోళనలను తానూ గమనించానని, మే దినోత్సవ కవాతుకు హాజరైన బ్రిటిష్ పత్రికా విలేఖరి ఫైజ్ రాయ్ మాక్ క్లీన్ ప్రకటించాడు. మాక్ క్లీన్ చెప్పినదాని ప్రకారం స్టాలిన్ ఒక్కడే ప్రశాంతంగా ఉన్నాడు.

మరొక వైపున కుట్రను వాయిదావేశారనే దానికి సాక్ష్యం ఉంది. మే 1కి కొద్ది రోజుల ముందు ఎడ్వర్డ్ VIII పదవీ విరమణ తరువాత రాజైన జార్జి VI యొక్క పట్టాభిషేకం మే 12న ఉంటుందని లండన్లో ప్రకటించారు. ఆ ఉత్సవానికి సోవియట్ ప్రతినిధి బృందాన్ని ఆహ్వానించారు. సోవియట్ ప్రభుత్వం ఆ ప్రతినిధి బృందానికి తుఖాచవస్కీ నాయకత్వం వహిస్తాడని నిర్ణయించింది. కరెల్ చెప్పిన దాని ప్రకారం కుట్రను మూడువారాల పాటు తుఖాచవస్కీ వాయిదా వేశాడు. అది అతను చేసిన ప్రాణాంతకమైన తప్పు.

అతని లండన్ పర్యటనకు సంబంధించిన తుఖాచవస్కీ యొక్క పత్రాలను మే 3న బ్రిటిష్ రాయబార కార్యాలయానికి పంపారు. కానీ ఆ మరుసటి రోజుననే ఆ పత్రాలను వెనుకకు తెప్పించి, సోవియట్ అడ్మిరల్ V.M. ఒర్లోవ్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తాడని ప్రకటించారు.

ప్రజా రక్షణ మంత్రిత్వశాఖ ఉపమంత్రిగా తుఖాచవస్కీని విడుదల చేసి, వోల్గా సైనిక జిల్లా కమాండరుగా నియమిస్తున్నామని మే 10న ప్రకటించారు. పార్టీ కేంద్రకమిటీ సభ్యులందరికీ మరియు ప్రత్యామ్నాయ సభ్యులకూ  మే 24న స్టాలిన్ ఒక పంపిణీ పత్రాన్ని (circular letter) పంపాడు. తుఖాచవస్కీ మరియూ ఇతరుల కుట్ర కార్యకలాపాలను గురించి వారికి తెలియజేశారు. తుఖాచవస్కీ పార్టీ కేంద్రకమిటీలో ప్రత్యామ్నాయ సభ్యుడైనందున, పార్టీ యొక్క అత్యున్నత సంస్థలోని  ఇతర సభ్యులనూ, ప్రత్యామ్నాయ సభ్యులనూ తుఖాచవస్కీని పార్టీ నుండి బహిష్కరించి, అతని కేసును NKVDకి బదిలీ చెయ్యడానికి అనుకూలంగానో లేదా వ్యతిరేకంగానో ఓటు వెయ్యాలని (చెప్పారు) అడిగారు.  కేంద్రకమిటీ సభ్యులు మరియూ ప్రత్యామ్నాయ సభ్యులు అందరూ తుఖాచవస్కీకి వ్యతిరేకంగా సూచించిన అన్ని చర్యలనూ బలపరిచారు.

కుట్ర నాయకుని మే 27న అరెస్టు చేశారు. అతని ప్రధాన సహచరులను 19 నుండి 31 మధ్య అరెస్టు చేశారు.  కాని వారిలో ఒకడు, ప్రజా రక్షణ మంత్రిత్వ శాఖ ఉప మంత్రి అయిన Y.B. గామర్నిక్ అతని అరెస్టుకు ముందు ఆత్మహత్య చేసుకున్నాడు.

జూన్ రెండున ప్రజా రక్షణ మత్రిత్వ శాఖ మిలటరీ కౌన్సిల్ (మిలటరీ కౌన్సిల్ ఆఫ్ ప్యూపిల్స్ కమిస్సార్ ఆఫ్ డిఫెన్స్) సమావేశాన్ని పిలిచారు. ఇంకా దర్యాప్తు ముగియనప్పటికీ కుట్రదారుల్లో కొందరు సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉన్నప్పటికీ స్టాలిన్ సమావేశానికి హాజరై ప్రసంగించాడు.

ఆయన తన ప్రసంగంలో ఇలా చెబుతూ ప్రారంభించాడు: "కామ్రేడ్స్ , సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైనిక-రాజకీయ కుట్ర ఉనికిపై ఎవరికీ అనుమానాలు లేవని నేను అనుకుంటున్నాను". పార్టీ మరియు సోవియట్ ప్రజలు అత్యుత్సాహంతో ఇంతకు ముందే కుట్రను గురించి బహిరంగపరచక పోవడానికి కారణాన్ని స్టాలిన్ వివరించాడు. అతను ఈ విధంగా చెప్పాడు: " సాధారణ పరిస్థితులు, మన శ్రేణుల పెరుగుదల, సైన్యం మరియు దేశం సాధించిన విజయాలు మొత్తం మీద మన జాగరూకతను తగ్గించాయి, మన దృష్టి యొక్క పదునును తగ్గించాయి".

తుఖాచవస్కీ మరియు అరెస్టుచేసిన ఇతరు కమాండర్లు జర్మను సైన్యంపై ఆధారపడడం గురించి స్టాలిన్ మాట్లాడాడు, కుట్రదారులకు లోతైన సైద్ధాంతిక వేదిక లేదని సూచించాడు. స్టాలిన్ ఈ విధంగా చెప్పాడు: " వారి బలహీనతలు ఏమిటి? వారికి ప్రజలతో సంబంధాలు లేవు... వారు జర్మను బలగాలపై ఆధారపడ్డారు... వారికి ప్రజలంటే భయం".

పరిపూర్ణ అవకాశవాదం కారణంగానే కొందరు సైనికాధికారులు కుట్రలో భాగస్వాములయ్యారని స్టాలిన్ సూచించాడు. కొందరు కుట్రదారులను తుఖాచవస్కీ మరియు ఇతరులు బెదిరించడం వలన వారితో చేరవలసి వచ్చిన విషయాన్ని గురించి అదేసమయంలో స్టాలిన్ ప్రస్తావించాడు. వారు స్వయంగా వచ్చి నిజాయితీతో తాము కుట్రలో పాల్గొన్న విషయాన్ని అంగీకరిస్తే అటువంటి వారిని క్షమించాలని స్టాలిన్ ప్రతిపాదించాడు.

సమావేశంలో సైన్యంలో అరెస్టులు జరగడం ఎర్ర సేనను బలహీనపరుస్తుందని సమావేశంలో ఆందోళనను వ్యక్తీకరించడాన్ని ఖండిస్తూ స్టాలిన్ ఈ విధంగా చెప్పాడు: " మనం, మన సైన్యంలో అపరిమితమైన ప్రతిభావంతులను కలిగి ఉన్నాము, వారికి పదోన్నతి కలిగించడానికి ఎవరూ భయపడకూడదు".

కుట్రదారుల సంఖ్య పెద్దది కాదనే ఆశాభావాన్ని స్టాలిన్ వ్యక్తం చేసినప్పటికీ, త్వరలోనే జూన్ 2 సమావేశానికి హాజరైన కొందరితో సహా చాలా మంది సైనికాధికారులను అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో చాలామంది అమాయకులు. మొట్టమొదటగా, సైనిక కుట్రకు కారణమైన రాజకీయ, సామాజిక కారణాలను అన్వేషించడానికిబదులు సామూహిక ఉన్మాదాన్ని రెచ్చగొట్టడాన్ని ప్రారంభించిన స్థానికి పార్టీ నాయకులు (అత్యంత చురుకుగా ఉన్న వారిలో కృశ్చేవ్ ఉన్నాడు) సృష్టించిన వాతావరణం కారణంగా వారి అరెస్టులు జరిగాయి. USSR పూర్తిగా విదేశీ గూఢచారులతో నిండి ఉందని నిరూపించడానికి, మరియు ఆవిధంగా అంతర్యుద్ధ కాలం నాటి విలక్షణమైన పాలనా పద్ధతులను నిలుపుకోవడానికి ఒక సాకుగా తుఖాచవస్కీ కుట్రను వారు ఉపయోగించుకున్నారు.(స్టాలిన్ పై మొత్తం

నిందను మోపడం ద్వారా ఈ అమాయకుల వేటలో తన భాగస్వామ్యాన్ని దాచడానికి కృశ్చేవ్ తరువాత ప్రయత్నించాడు). ప్రజా శత్రువులను బహిరంగ పరచడంలో తమ విజయాల కారణంగా పదోన్నతి పొందడానికి సిద్ధమైన NKVDలోని స్వప్రయోజనాపరులు, లేదా అరెస్టు అయిన వారి పదవులను తాము చేపట్టాలనే ఆత్రుతతో ఉన్న స్వప్రయోజనాపరులు అయిన సైనికాధికారులు చేసిన అపవాదు ఆరోపణల వల్ల కూడా అరెస్టు అయినవారి సంఖ్య పెరిగింది.

ఎర్ర సేన కమాండింగ్ ఆఫీసర్లను అరెస్టు చెయ్యడం, కాల్చి చంపడం వలన గొప్ప దేశ భక్త యుద్ధంలో ప్రాణాంతకమయ్యిందని ఇప్పుడు రష్యన్ ప్రచార సాధనాలు నొక్కి చెపుతున్నాయి. ఎర్ర సైన్యం యొక్క అధికారులందరూ దాదాపు తుడిచిపెట్టుకు పోయారని వాదించడం జరిగింది. 1937-1939 మధ్య దాదాపు 40,000 మంది సైన్యాధికారులు (కమాండింగ్ ఆఫీసర్లు) అనేక విధాలైన అణచివేతలకు గురయ్యారని కొందరు ఎత్తిచూపుతున్నారు. వాస్తవానికి ఈ కాలంలో సైన్యం నుండి తొలగించిన 37 వేలమంది అధికారులలో 9వేల మంది, తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధులు రావడం లేదా రాజకీయేతర నేరాలకు, దుష్ప్రవర్తనకు గాను శిక్షకు గురవడం వంటి సహజ కారణాల వలన చనిపోయారు. రాజకీయ నేరాలకు గాను శిక్షించిన 29,000 మందిలో 13వేల మందిని తరువాత తిరిగి సైన్యంలో నియమించారు. వారిలో చాలామంది మహత్తర దేశభక్త యుద్ధంలో ( మార్షల్ రాకోవస్కీ లాగా) వీరోచితంగా పోరాడారు. నాలుగు వేల మందిని కాల్చి చంపారు. దాదాపు 12 వేలమంది శ్రామిక శిబిరాలలో తమ శిక్షా కాలాన్ని గడిపారు. ఈ సంఖ్య పెద్దదే అయినప్పటికీ 1941లో మొత్తం సైనికాధికారుల సంఖ్య 6లక్షల 80 వేలనే విషయాన్ని ఎవరైనా తెలుసుకోవాలి.

తుఖాచవస్కీ మరియు అతని సమర్థకుల స్థానంలో సైనిక విధుల నిర్వహణలో తామెంతో యోగ్యమైనవారిమని నిరూపించిన జనరల్స్ మరియు మార్షల్స్ కొత్త బృందం వచ్చింది. మరెవరి నుండో కాక జోసెఫ్ గోబెల్స్ నుండే ఈ వాస్తవానికి గుర్తింపు వచ్చింది. నాజీ జర్మనీ ఆచరణాత్మకంగా ఓడిపోయినప్పుడు అనేక సంవత్సరాలుగా తాను నాసిరకం జాతి ప్రతినిధులని వ్యవహరించిన వారి యోగ్యతలను అతను గుర్తించాడు. 1945, మార్చి 16న తన వ్యక్తిగత డైరీలో అతనీ విధంగా వ్రాసుకున్నాడు: " జనరల్ స్టాఫ్ నాకు బహుమతిగా సోవియట్ జనరళ్ళ,మార్షళ్ల... జీవిత చరిత్రలున్న ఒక పుస్తకం ఇచ్చారు. వారిలో ఎక్కువమంది యువకులు. వారిలో ఎవ్వరూ 50 ఏళ్ళు పైబడిన వారు లేరు. గొప్ప విప్లవ రాజకీయ కార్యకలాపాల అనుభవం వారికి ఉంది. వారు నిబద్ధత కలిగిన బోల్షివిక్కులు, చాలా బాగా శక్తివంతమైన వ్యక్తులు. వారి ముఖాలను చూస్తే వారు జానపద నేపథ్యంలోనుండి వచ్చినవారని తెలుస్తుంది. చాలా మంది కార్మికుల, చెప్పులు కుట్టే వారల, సన్నకారు రైతుల తదితరుల కొడుకులు. సంక్షిప్తంగా చెప్పాలంటే, సోవియట్ యూనియన్ యొక్క సైనిక నాయకత్వం మనకంటే ఉన్నతమైన సామాజిక మూలం నుంచి వచ్చిన వారనే నేను అసహ్యకరమైన నిర్ధారణ చెయ్యవలసి యుంటుంది... గత సంవత్సరాలలో మేము చేసిన తప్పులేమిటో ఈ పుస్తకంలో మేము సులభంగా చూస్తాము".

నాజీ జర్మనీ తన స్వంత తుఖాచవస్కీలను చాలా ఆలస్యం కావడానికి ముందే వదిలించుకోలేదని ఆలస్యంగా ఏడుస్తూ, ఎర్ర సేన బలమైన ప్రజా సంబంధాలను కలిగి ఉండడం లోనే దాని బలం ఉందని గోబెల్స్ వివరించాడు. ఎర్ర సేన శ్రేణులలోని 'అపారమైన ప్రతిభను' గురించి మరియు తుఖాచావస్కీ మరియు ఇతరులకు 'ప్రజలతో సంబంధాలు లేవనీ', వారు 'ప్రజలంటే భయపడతారనీ' స్టాలిన్ చెప్పినదానిలోని సత్యాన్ని అనుకోకుండా నాజీ ప్రచార సారధి గుర్తించాడు.

నాజీ జర్మనీ మరియు దాని మిత్ర దేశాలపై సోవియట్ ప్రయత్నాల ద్వారా సాధించిన విజయం తన దేశంలో ఉన్న ప్రపంచం లోని అనేక దేశాలలో ఉన్న మాదిరిగానే మరియు యూరపులో సగం మీద తన నియంత్రణను సాధించడానికి హిట్లరును అనుమతించిన పంచమాంగ దళాన్ని నిర్మూలించడంలో సోవియట్ నాయకత్వం విఫలమై వుంటే సాధ్యమయ్యేది కాదు. దురదృష్టవశాత్తూ 1991 నాటికి సోవియట్ సైన్యం మరియు పార్టీ కూడా తమ లక్షణాన్ని మార్చుకున్నాయి, మరియు ప్రజలతో తమకున్న బాంధవ్యాన్ని కోల్పోయాయి. సోషలిజంపై పెట్టుబడిదారీ పునరుద్ధరణ శక్తులు తాత్కాలిక విజయాన్ని ఈ మార్పులు సులభతరం చేశాయి.

*****

# The Tukhachevsky Conspiracy
# On the 70th Anniversary of the Treason Trials

Yuri Yemelianov

On the 11th of June 1937 Moscow radio announced the arrest of the former chief of the Red Army General Headquarters Marshal M. Tukhachevsky and 7 other Soviet leading military figures. The arrested were put to trial before the military branch of the USSR Supreme Court. The radio report said that they were 'accused of having violated their duty as soldiers, of having broken their military oath of allegiance and of having committed treason against the Soviet Union in the interests of a foreign country... It was established that the defendants... had organised an anti-State movement and had been in contact with the military circles of a foreign country pursuing an anti-Soviet policy. In favour of that country the defendants conducted military espionage. Their activity was aimed at ensuring the defeat of the Red Army in the event of the country being attacked. The ultimate aim was the restoration of big land ownership and capitalism. All accused made confessions'.

After a brief trial the USSR Supreme Court passed death penalty on all the defendants. Subsequently a substantial number of other military and Party officials were arrested and put to trial.

Now these events which happened over 70 years ago are used in post-Soviet Russia as a pretext for another noisy anti-Soviet propaganda campaign. Mass meetings and marches with Christian crosses are organised to commemorate the 70th anniversary of these events. TV and other mass media use this occasion in order to continue depicting the USSR history as the time of 'Great Terror' against innocent people, falsely accused of crimes which they did not commit. It is also claimed that the arrest of Tukhachevsky and other Soviet military leaders seriously handicapped the Red Army which led to severe setbacks in 1941, loss of great Soviet territories and manpower.

For the first time this interpretation of the arrest and trial of Tukhachevsky and others was made public by N. S. Khrushchev over 50 years ago. The then First Secretary of the CPSU asserted that the German Gestapo concocted papers, which compromised Tukhachevsky and others in order to weaken the Red Army on the eve of World War II. These forged papers were passed to the Soviet Government. Khrushchev claimed that Stalin was pathologically suspicious and this was the reason why he took the German fabrication at its face value and ordered the arrest of Tukhachevsky and others. According to Khrushchev further arrests and trials were caused by Stalin's paranoia and his inborn cruelty.

Though there are some real facts behind Khrushchev's version (e.g. the existence of papers forged by the Gestapo) his explanation is refuted by a number of comparatively recent publications made by a number of Russian historians, including the author of the present article. In such books as A. Martirosyan's 'The Conspiracy of Marshals' (Moscow, Veche, 2003), S. Minakov's 'Stalin and the Conspiracy of Generals' (Moscow, Yauza, 2005), 'The Conspiracies and the Struggle for Power. From Lenin to Khrushchev' (Moscow, Veche, 2003) by R. Balandin and S. Mironov, a reader will find detailed and ample evidence which contradicts the essence of Khrushchev's version.

But even before the publication of these and other Russian books a number of authors in the West presented some facts which proved beyond doubt that the Tukhachevsky conspiracy was not a result of Stalin's gullibility or a figment of his imagination but a stark reality. The appropriate facts were narrated in memoirs by a former German Intelligence chief Walter Schellenberg, in a book by a former NKVD (People's Commissariat for Internal Affairs) officer Alexander Orlov, who escaped from the USSR to the West in 1938, in a book 'The Conspirators' by an American historian Geoffrey Bailey. A brief account of how the Tukhachevsky plot was formed and developed was given in the book 'Hitler Moves East 1941–1943' by a former personal interpreter of Hitler, Paul Schmidt (his literary name — Paul Carell).

Summarising all these facts narrated and analysed by Russian, German and American authors one comes to a conclusion that the origin of the June 1937 events differs radically from the explanation given by Khrushchev and modern Russian political mass media. First of all, these events were connected with the struggle going on inside the Soviet Communist Party in the 1920s. One should take into account that since 1918 L. D. Trotsky was the chairman of the Revolutionary Military Council of the Soviet Republic and its People's Commissar for military affairs. Many of the leading figures in the Red Army were appointed by Trotsky during the Civil War. Sharing the political views of their chief they tended to overrate military methods of administration and the role of the Red Army in the world revolutionary process. Many of them continued to occupy commanding posts in the Red Army after Trotsky was ousted from his posts in 1925.

Despite their public recantations, many of them continued to share Trotsky's views and attitudes with their typical blend of adventurism and disregard for ideological principles, especially when dealing with the enemies of the Soviet Revolution. The adventurist approach to the problems of military strategy and organisation of the Red Army was characteristic for Tukhachevsky and the group of his supporters. The differences on these issues led to latent but growing confrontation of this group with the majority of the Red Army commanders.

Like Trotsky himself many of the Trotskyists in the Red Army were prone to put their personal ambitions above the interests of the working class and the Soviet state. Some of them dreamt of Bonapartist careers.

The tendency to conclude alliances with politically and ideologically alien forces for the sake of personal struggle for power (so typical for Trotsky during his political career) revealed itself in establishing close relations between some Soviet and German officers. At that time the Versailles treaty barred Germany from having military educational establishments. According to a secret Soviet-German agreement concluded at the initiative of Trotskyist Karl Radek who was then influential in the Soviet Government, a large group of German officers set up their military schools in Soviet Russia thus by-passing the clauses of the Versailles treaty. Not only Radek, but other Soviet leaders supported this agreement since at that time the cooperation of Soviet Russia with Germany was seen as a breakthrough of the united Anti-Soviet front of capitalist states. The possible negative consequences of the agreement were not taken into account.

While the Soviet-German agreement existed Tukhachevsky and a number of other Soviet military commanders cultivated friendly relations with their German colleagues. The latter often invited the Soviet officers to Germany. Unfortunately

such contacts were not limited to exchanges of opinions in the field of purely professional problems. Some of the military of both countries tended to discuss the benefits of military rule and possibilities of joint interference of the military into civilian lives of both countries. Plans for mutual assistance of the military of the two countries in case of political changes in the two countries began to evolve.

The Nazi takeover in 1933 interrupted the active military cooperation between Germany and the USSR. Though at that time the German military wholly supported Hitler, they were keen to mind their own interests and were ready to take power if the Nazi regime was to totter. (The German military plotters almost performed a coup d'etat in September 1938. Then they were afraid that Germany would lose the war in case Britain and France would take a resolute stand and defend Czechoslovakia. Only the capitulation of France and Britain at Munich made the plotters discard their plans. Another attempt to overthrow the Hitler government was undertaken by them in July 1944 at the time when the Nazi regime was already doomed.)

Their own plans of military takeover in the USSR were nourished by Tukhachevsky and his supporters. At the same time Tukhachevsky and others tried to enlist support of some ambitious Party leaders for realisation of their Bonapartist plans. According to Paul Carell, 'since 1935 Tukhachevsky had maintained a kind of revolutionary committee in Khabarovsk... Its members included senior administrative officials and Army commanders, but also some young Party functionaries in high posts, such as the Party leader in the Northern Caucasus, Boris Sheboldayev'.

Despite the termination of the Soviet-German military agreement Tukhachevsky maintained close cooperation with the German generals. Carell wrote: 'In the spring of 1936 Tukhachevsky went to London as the leader of the Soviet delegation attending the funeral of the King George V. Both his outward and homeward journeys led him through Berlin. He used the opportunity for talks with leading German generals. He wanted to make sure that Germany would not use any possible revolutionary unrest in the Soviet Union as a pretext for marching against the East. What mattered to him most was his idea of a German-Russian alliance after overthrow of Stalin... Tukhachevsky became increasingly convinced that the alliance between Germany and the Soviet Union was an inescapable commandment of history'.

In his book 'The Conspirators' Geoffrey Bailey quotes an attested remark by Tukhachevsky made at that time to the Rumanian Foreign Minister Titulescu. He said: 'You are wrong to tie the fate of your country to countries which are old and finished, such as France and Britain. We ought to turn towards new Germany. For some at least Germany will assume the leading position on the continent of Europe'.

Meanwhile the pro-German statements made by Tukhachevsky in Western European countries during his trip to Britain became known in France and Czechoslovakia. The mutual assistance treaties of both countries with the USSR concluded in 1935 united them in a joint anti-Nazi coalition. The information that such an important figure as Tukhachevsky took a pro-German stand caused grave concern in Paris and Prague. The two governments notified the Soviet Government about Tukhachevsky's statements.

Meanwhile at the end of 1936 and the beginning of 1937 a number of Red Army officers were arrested in the USSR. During their interrogation the NKVD got information about the existence of a wide-spread plot against the Soviet Government.

It was a time when arrests of some saboteurs, connected with the Trotskyist opposition revealed the lack of vigilance and political insight on the part of many Party functionaries.

It all happened at the time when the USSR adopted a new Constitution, called Stalinist, as Stalin was its initiator. Its constitution was meant to promote the democratisation of Soviet society. Unfortunately many of the Party officials, especially on a local level were reluctant to put the principles of the new Constitution into practice. Since 1917 during almost two decades they got accustomed to methods of administration used at the time of the Civil War. Many of them grew accustomed to their unchallenged high positions and they drew support from close circles of their personal friends. In fact their political attitudes were close to those of Tukhachevsky and his supporters. At the plenary session of the Central Committee of the USSR Communist Party held in February-March 1937 many of its members demanded increased repressive measures instead of the democratisation urged by the Stalinist Constitution.

In his speech at this plenary session Stalin spoke about the urgent need to raise the ideological and political level of all Party functionaries and offered a plan for their education. At the same time he severely criticised the tendency of Party officials to surround themselves by groups of their personal supporters. He suggested electing new functionaries at every Party level while the old functionaries were being educated at specially set-up schools. Stalin warned that unless the Communist Party kept close contacts with the working class it might perish. He reminded of the fate of Antaeus from Greek mythology, who lost the battle with Hercules as soon as he failed to have a contact with the Earth, who was his mother.

But the words of Stalin were unheeded by many of the Party officials. They were afraid to lose their jobs and they started to devise plans of mass reprisals in order to get rid of potential competitors for their posts.

Meanwhile Tukhachevsky and other conspirators, using unrest among the Party functionaries, accelerated preparations for a coup d'etat. Tukhachevsky intended to ask the USSR People's Commissar for Defence K.E. Voroshilov to convene a conference on military problems in the Kremlin. Tukhachevsky planned to come to the conference with his supporters and to surround the Kremlin with troops loyal to him. Stalin and some of his Politbureau colleagues were to be arrested and shot immediately.

After the end of the plenary session of the Central Committee the conspirators increased their preparations. Carell wrote: 'In March 1937 the race between Stalin and Tukhachevsky was becoming increasingly dramatic... Why did the Marshal not act then? Why was he still hesitating? The answer is simple enough. The moves of General Staff officers and Army commanders, whose headquarters were often thousands of miles apart, were difficult to coordinate especially as their strict surveillance by the secret police forced them to act with the utmost caution. The coup against Stalin was fixed for the 1st of May 1937, mainly because the May Day Parades would make it possible to move substantial troop contingents to Moscow without arousing suspicion'.

At that time Trotsky in his 'Bulletin of the Opposition' wrote about a probable rebellion of the Soviet military against Stalin. On the 9th of April 1937 the chief of the Red Army Intelligence Board S. Uritsky informed Stalin and Voroshilov that in Berlin

there were rumours about the opposition of the Soviet military to the Soviet leadership.

By that time the Gestapo got wind of the negotiations of Tukhachevsky with the German military leaders. In order to get fuller information about relations between the military leaders of the two countries Gestapo agents penetrated the archives of the Wehrmacht and stole some of the documents pertaining to the contacts of the German military with the Soviet. The Gestapo agents tried to conceal the theft of documents by setting fire to the archives. After the stolen documents were analysed the Gestapo deputy chief Heydrich came to the conclusion that there was ample evidence of the secret cooperation between the leaders of the Wehrmacht and the Red Army. The Gestapo informed Hitler about the documents.

Despite the pro-German statements of Tukhachevsky, Hitler and others in the Nazi leadership were not happy over clandestine contacts between the military leaders of Germany and the USSR. The Nazi leaders considered that the establishment of the military dictatorship in Russia might stimulate similar developments in Germany. And the military dictator of Russia Tukhachevsky might help his German colleagues during the future coup. Hitler decided to thwart the joint conspiracy of the military leaders of the two countries. He ordered the sending of the stolen documents to Moscow, but adding to them fabrications to make the materials even more shocking. German Intelligence chief Walter Schellenberg later wrote that the false additions constituted but a minor part of the whole collection, which was secretly sold to the Soviet Union. (Later in 1971 V. M. Molotov claimed that he, Stalin and other Politbureau members knew about the Tukhachevsky conspiracy before they got the German documents.)

There are different versions of the subsequent events. On the one hand there is substantial evidence that the military coup scheduled for the 1st of May was frustrated at the last minute. Some people present at the time at Red Square remembered that immediately after the beginning of the parade the rumours were spread about an imminent terrorist act against Stalin and other Politbureau members who at that time occupied the tribune on the Lenin Mausoleum. Later NKVD officer Pavel Meshik claimed that he personally arrested a terrorist on the upper floor of the building adjacent to Red Square just when he was getting ready to shoot. Meshik said that he was awarded the Order of Lenin for this arrest.

A British correspondent Fitzroy MacClean who was present at the May Day parade stated that he noticed nervousness in the conduct of the Politbureau members. Some of them hardly watched the parade. According to MacClean only Stalin preserved an unperturbed mien.

On the other hand there is evidence that the coup was postponed. Just before the 1st of May in London it was announced that on the 12th of May there would be the coronation of George VI who had become the King after the abdication of Edward VIII. The Soviet delegation was invited for the ceremony and the Soviet Government decided that Tukhachevsky would be a leader of the delegation. According to Carell, Tukhachevsky ‘postponed the coup by three weeks. That was his fatal mistake’.

On the 3rd of May documents of Tukhachevsky were sent to the British Embassy in connection with his visit to London. But on the next day the papers were

called back and it was announced that the Soviet admiral V. M. Orlov would be a chief of the delegation.

On the 10th of May it was announced that Tukhachevsky was relieved from the duties of the deputy of the People' Commissar for Defence and made the commander of the Volga military district. On the 24th of May Stalin sent a circular letter to all the members and alternate members of the Party Central Committee. They were informed about the conspiratorial activities of Tukhachevsky and others. Since Tukhachevsky was an alternate member of the Central Committee, other members and alternate members of this highest body of the Party were asked to vote for or against his expulsion from the Party and transfer of his case to the NKVD. All the members and alternate members of the Central Committee supported the suggested measures against Tukhachevsky.

The leader of the conspiracy was arrested on the 27th of May. Between 19 and 31 his major collaborators were arrested. But one of them, the deputy People's Commissar for Defence Y. B. Gamarnik committed suicide just before his arrest.

On the 2nd of June the session of the Military Council of the People's Commissary of Defence was convened. Though the investigation was not over yet and it was probable that some of the participants of the plot were present at the session Stalin attended it and spoke before it.

He began his speech, saying: 'Comrades, I think that now nobody has doubts about the existence of military-political conspiracy against the Soviet power'. Stalin explained the reason why the conspiracy was not exposed earlier by euphoria of the Party and the Soviet people. He said: 'The general situation, the growth of our ranks, the achievements of the Army and the country as a whole decreased our political vigilance, diminished sharpness of our sight'.

Stalin spoke about the dependence of Tukhachevsky and other arrested commanders on the German military and suggested that the conspirators did not have any profound ideological platform. Stalin said: 'What was their weakness? They lacked contact with the people... They relied on the forces of the Germans... They were afraid of the people'.

Stalin suggested that some of the military officers got involved into conspiracy out of sheer opportunism. At the same time Stalin spoke about some of the plotters who were intimidated by Tukhachevsky and others and were forced to join them. Stalin proposed to forgive such people if they came and honestly told about their participation in the plot.

Refuting concern expressed by some of the speakers at the session that the arrests among the military might weaken the Red Army Stalin said: 'We have in our army unlimited reserves of talents... One should not be afraid to move people upwards'.

Though Stalin expressed hope that the number of conspirators was not great, soon many of the military, including some of those who participated at the 2nd of June session, were arrested. Among those who were arrested many were innocent. First and foremost their arrests were caused by the atmosphere created by many local Party officials (and Khrushchev was among the most active) who, instead of searching for political and social reasons for the military conspiracy started to foment mass hysteria. They used the Tukhachevsky conspiracy as a pretext to prove

that the USSR was full of foreign spies and thus to retain administrative methods typical of the Civil War. (Later Khrushchev tried to conceal his participation in this witch hunt by putting all the blame for it upon Stalin.) The toll of arrested increased also due to slanderous accusations made by careerists in the NKVD, ready to get promotion for their successes in exposing ‘enemies of the people’, or by career-minded military officers, eager to take the posts of those who were arrested.

Now the Russian mass-media assert that the arrests and executions of the Red Army commanding officers were fatal for the development of the Great Patriotic War. It is claimed that the officers’ corps of the Red Army was almost decimated. Some point out that 40 thousand of the commanding officers were subjected to various reprisals in 1937 – 1939. In fact out of 37 thousand officers who were dismissed from the Army in this period about 9 thousand were those who died due to natural causes, got severe chronic diseases or were punished for non-political crimes and misbehaviour. Out of 29 thousand officers sacked for political offences 13 thousand were later restored to the Army. Many of them (like Marshal Rokossovsky) fought heroically in the Great Patriotic War. Four thousand were executed and about 12 thousand served their terms in the labour camps. Though these are large numbers, one should be aware that the total number of the Army officers in 1941 was 680 thousand.

In place of Tukhachevsky and his supporters came a new cohort of generals and marshals who proved quite worthy in performing their military duties. The recognition of this fact came from none other than Joseph Goebbels. When Nazi Germany was practically defeated he recognised at last the merits of those whom he for many years treated as representatives of an inferior race. In his personal diary Goebbels wrote on the 16th of March, 1945: ‘The General Staff presented me a book with biographies of Soviet generals and marshals... Most of them are young; almost none of them is over 50 years. They have a rich experience of revolutionary-political activity. They are convinced Bolsheviks, very energetic people. When one looks upon their faces one can see that they are made of healthy folk staff. Most of them are sons of workers, cobblers, small holding peasants, etc. In short, I must make an unpleasant conclusion that the military leaders of the Soviet Union are of better social origin than our own... From this book it is easy to see what mistakes we made in the previous years’.

Belatedly lamenting that Nazi Germany did not get rid of its own Tukhachevskys before it was too late, Goebbels explained the strength of the Red Army in the fact that it had strong ties with the popular masses. Inadvertently the chief of Nazi propaganda recognised the truth of Stalin when the latter spoke about ‘unlimited reserves of talents’ in the ranks of the Red Army and stated that Tukhachevsky and others ‘lacked contact with the people’ and ‘were afraid of the people’.

The victory over Nazi Germany and its allies achieved mostly by the Soviet effort would not be possible if the Soviet leadership failed to get rid of its ‘Fifth Column’, similar to those which existed in many countries of the world and which allowed Hitler to establish his control over half of Europe. Unfortunately by 1991 both the Soviet Army and the Party changed their character and lost most of their staunch ties with the people. These changes facilitated the temporary triumph of capitalist restoration forces over socialism.

Click here to return to the September 2007 index.